క్లుప్తంగా

ఘనంగా మహిళా దినోత్సవం

గుత్తి రూరల్: జక్కలచెరువు, అనగానదొడ్డిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది శారద, రామాంజనమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, ఏఎస్ఎం సుగుణాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ మోనాలిసా, ఆశా కార్యకర్తలు దస్తగిరిమ్మ, అంగన్‌వాడీ హెల్పర్ సరస్వతి పాల్గొన్నారు.

చెర్లోపల్లిలో చెన్న కేశవస్వామి కల్యాణం



కల్యాణోత్సవానికి స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్తున్న దృశ్యం

గుత్తి రూరల్: చెర్లోపల్లి గ్రామ శివారులో కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. మంగళవారం ఆలయంలో అర్చకులు శ్రీదేవి, భూదేవి సహిత చెన్న కేశవ స్వామిని కొలువు దీర్చి కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజాము నుంచి స్వామికి గంగపూజ, గణపతి పూజ, గంగా జలాలతో అభిషేకాలు, హారతులు, అర్చన, మహా మంగళ హారతులు గావించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామంలో స్వామి బ్రహ్మ రథోత్సవం ఘనంగా సాగింది. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. మొక్కుబడి ఉన్న భక్తులు భక్తులు బియ్యం, బేడలను సమర్పించారు.

చలివేంద్రం ప్రారంభం



చలి వేంద్రాన్ని ప్రారంభించిన ముస్లింలు

గుత్తి: స్థానిక గాంధీ సర్కిల్లో వైఎస్సార్ విగ్రహం ఎదురుగా మంగళవారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత పెద్ద జనాబ్ అన్వర్ సాహెబ్ చలి వేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రఫీక్,జిలాన్, ఉపాధ్యక్షులు రియాజ్, జాయింట్ సెక్రెటరీ దస్తగిరి, కోశాధికారి నజీర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యకార్యమన్నారు. ఈసందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. అసోసియేషన్ సభ్యులు వెల్డింగ్ రవూఫ్, ఖురేషి అన్వర్, రఫి, ఇస్మాయిల్,ఫయాజ్, ఆసిఫ్, అజీజ్, ఎంపీ బాషా, రిలయన్స్ బాషా, గోరా మాబు, డిష్ అన్వర్,కార్పెంటర్ బాషా, ఆరీఫ్, మర్తాడు అన్సార్, ఖాజా పాల్గొన్నారు.

మన్యుసూక్త హోమం



మన్యుసూక్తహోమం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం మన్యుసూక్తహోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ యాగశాలలో నెట్టికంటి ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ హోమాన్ని నిర్వహించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

యల్లనూరు: మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ పట్టభద్రులు, ఉపధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి తరపున ప్రచారంపై సమావేశం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పామిడిలో హోలీ సంబరాలు

పామిడి: పట్టణంలో మంగళవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్న, పెద్ద, ఆడ, మగ అన్న తారతమ్యం లేకుండా రంగోత్సవం నిర్వహించారు డబ్బేదార్‌ఫిర్కా, రంగసు భేఫిర్కాల ఆధ్వర్యంలో ఎద్దుల బండ్లలో రంగునీళ్ల డబ్బాలను ఉంచుకొని వీధుల్లో రంగులు వెదజల్లుకుంటూ సంతోషంగా గడిపారు. అంతకుముందు సోమవారం రాత్రి హోలీపండుగలో భాగంగా స్థానిక ఉట్లమాను వద్ద కామ దహనం చేశారు. ఈసందర్భంగా రాత్రి తప్పెట్లమోతల నడుమ యువత చిందేస్తూ కామన్న పండుగ సంబరాలను జరుపుకున్నారు.

సమస్యల పరిష్కారానికే సంక్షేమయాత్ర

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: నియోజక వర్గంలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రజా సంక్షేమయాత్రకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం ఎనిమిదో రోజు సంక్షేమయాత్ర చాగల్లులో ప్రారంభమై తబ్జూల, శింగనగుట్టపల్లి వరకు సాగింది. ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, .గ్రామస్తులు ఎమ్మెల్యేకు హారతులిచ్చి ఘనస్వాగం పలికారు. ఎమ్మెల్యే యాత్ర మధ్యలో వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమయాత్రకు గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి తబ్జూలలో ఎమ్మెల్మే కేతిరెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు. గుంతకల్లు ఎమ్మెల్యే పాత్రికేయులతో మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం వల్ల ప్రజల్లో పార్టీపై మరింత నమ్మకం ఏర్పడడంతో పాటు వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడి పాదయాత్రకు విచ్చేసిన అభిమానులు, కార్యకర్తలను చూస్తుంటే జరగబోవు ఎన్నికల్లో కేతిరెడ్డికి మరింత మెజారిటీ తప్పక వస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుంటామన్నారు.





పెద్దారెడ్డి పాదయాత్రకు సంఘీబావం తెలుపుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీలో చేరిన జేసీ అనుచరులు

ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అప్పటి పాలకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తమ స్వార్థం కోసమే గ్రామాల్లో చిచ్చులు పెట్టి ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయ భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ, ప్రతి గడపకూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించారన్నారు. అర్హులకు తప్పక న్యాయం జరుగుతుందన్న భావన జగనన్న పాలనలో ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీలు రామిరెడ్డి, పప్పక కళావతి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, తబ్జూల పెద్దబాబు, నాగిరెడ్డి, విజయ్, శింగనగుట్టపల్లి, సురేంద్ర, గంగన్న, గంగరాజు,తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా ప్రజా సంక్షేమయాత్ర బుధవారం శింగనగుట్టపల్లి నుంచి చిక్కేపల్లి, నామనాంకపల్లి, షేక్‌పల్లి, ధర్మాపురం వరకు సాగనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

వైఎస్సార్ సీపీలో చేరిక

ఎన్నో ఏళ్లుగా జేసీ సోదరుల కోసం పని చేసిన ఆయన వర్గీయులు వీరయ్య, రంగారెడ్డి, వీరశేఖర్, పెద్దనారాయణ స్వామి, మేకలన్న, చిన్న నారాయణ స్వామి, సుదర్శనతోపాటు శింగనగుట్టపల్లిలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

తాగునీరు పొదుపుగా వాడుకోండి

గుంతకల్లుటౌన్: తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని మండీబజార్ ట్యాంక్ సంప్ నిండి రోడ్లపై నీరు పారుతున్నట్లు అందిన సమాచారం మేరకు కమిషనర్ ఆ ఏరియాకు వెళ్లి వాటర్‌వర్క్స్ సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మేర నీటిని వదిలి వెంటనే ఆ వాల్వ్‌లను బంద్ చేయాలన్నారు. అనంతరం మోదినాబాద్, హంపయ్య కాలనీల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం

శింగనమల: నాయనవారిపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో గడ్డివామి దగ్ధమైంది. స్థానికుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన గాజుల ప్రసాద్, శ్రీనివాసులు గ్రామశివారు గడ్డివాములు వేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వాములకు నిప్పుపెట్టారు. గమనించిన స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. అప్పటికే పశుగ్రాసం కాలిపోయింది. ఘటనలో దాదాపు రూ.2 లక్షలు నష్టం వాటిల్లింది. ఈమేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దేశం మొత్తం చూపు ఏపీ వైపు

అనంతపురం: విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సదస్సు విజయవంతం కావడంతో రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రావడంతో దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ ఈ.హరిబాబు అన్నారు. మంగళవారం ఎస్ఆర్ఐటీ కళాశాలలో మోడల్ జీ–20 యువ సమ్మేళనం నిర్వహించారు. వీసీ హరిబాబు మాట్లాడుతూ మోడల్ జీ–20 యువ సమ్మేళనం నిర్వహణతో విద్యార్థుల్లో ఔత్సాహిక పారిశ్రామిక విధానం, విదేశీ సంబంధాలు, పరస్పర ఆలోచనా మార్పిడి, నూతన ఆవిష్కరణలపై అవగాహన, గ్లోబల్ మార్కెట్‌పై పట్టు తదితర అంశాలు విద్యార్థుల్లో అవగాహన ఏర్పడడానికి చక్కటి వేదికవుతుందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో జరిగిన తరహాలోనే విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడడం ప్రశంసనీయమన్నారు. జీ–20 దేశాల్లో ఉన్న వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై విద్యార్థులు ప్రసంగించిన తీరు అద్భుతంగా ఉందన్నారు.

అంతర్జాతీయ సదస్సులా నిర్వహించడం గర్వకారణం:

మహిళా సాధికారిత, స్థిరమైన లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన కలిగే రీతిలో అంతర్జాతీయ వేదిక తరహాలోనే ఇలాంటి సదస్సులు నిర్వహించడం గర్వకారణమని వీసీ అన్నారు. మార్కెట్‌కు దీటుగా నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇంజినీరింగ్ విద్యార్థులకు దోహదపడిందన్నారు. జీ–20 దేశాలైన అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, యూకే, టర్కీ, యూరప్, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, యూఎస్ఏ, జపాన్, రష్యా, సౌదీ అరేబియా, సౌత్ ఆఫ్రికా, సౌత్ కొరియా, టర్కీ, మెక్సికో దేశాల తరహాలోనే వివిధ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రసంగించారు. కర్ణాటక, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్, మోడల్ జీ–20 సమ్మిట్ అధ్యక్షుడు స్టీఫెన్ అనురాగ్, సీనియర్ జర్నలిస్ట్ కోరిన్ సారెస్ తదితర ప్రముఖులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. టోస్ట్‌మాస్టర్, వహీద పర్వీన్, ఎల్‌టీ సుమిత, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మంజీర తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ డెలిగేట్స్‌గా లిటిటియా డీకోశా, శ్రీ నిత్య, వినయ్, బాలెంచ్, పల్లవి, రామాంజనేయులుకు దక్కింది. కార్యక్రమంలో ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ హరిబాబు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను , మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ మహబూబ్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మూడు గ్రాడ్యుయేట్ ఎన్నికల బూత్‌లు, ఒక టీచర్ ఎన్నికల బూత్‌ను పరిశీలించారు. ఆర్ఐ సందీప్, వీఆర్వోలు రంగయ్య, చంద్రకళ, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

అనాథ శవానికి దహన సంస్కారాలు



అనాథ శవానికి దహన సంస్కారాలు నిర్వహిస్తున్న ఆ నలుగురు సేవా సమితి సభ్యులు

గుంతకల్లు రూరల్: అనాథ శవానికి మంగళవారం ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. వివరాలు... పట్టణ శివారులోని పొలాల్లో కొంత కాలంగా చెట్ల కింద ఉంటున్న ఒక అనాథ వ్యక్తి (60) మూడు రోజుల క్రితం మరణించాడు. విషయం తెలుసుకున్న కసాపురం ఎస్ఐ గోపాలుడు వెంటనే ఆ నలుగురు సేవా సమితికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఆ నలుగురు సేవా సమితి సభ్యులు మృతదేహాన్ని అక్కడే దహనం చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంజులా వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి, లింగేశ్వర్, సాయి, చరణ్ మారుతి, అశోక్, పొలం యజమాని హరి పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

గుత్తి: పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో లే అవుట్ నంబర్–476/84 లో మున్సిపల్ రోడ్డు(16 అడుగులు)ను ఎస్. నాసిర్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి మంగళవారం ఆక్రమించడానికి ప్రయత్నించాడని అతడిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సీఐ వెంకట్రామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. తాడిపత్రి రోడ్డు కాలనీకి చెందిన సురేంద్ర, అన్వర్ హుస్సేన్, రాఘవేంద్ర, సురేష్‌కుమార్, శంకర్ రెడ్డి మాట్లాడుతూ కొంత కాలంగా మున్సిపాలిటీకి సంబంధించిన 16 అడుగుల దారి వివాదంగా మారిందన్నారు. విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

16, 17 తేదీల్లో తపాలా ఉద్యోగుల సమ్మె

శింగనమల: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16,17 తేదీల్లో సమ్మె చేపడుతున్నట్లు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నేత నబీ తెలిపారు. మంగళవారం స్థానిక పోస్టాఫీసు కార్యాలయం వద్ద సమ్మె బ్యానర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సీనియర్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సబ్‌స్లాబ్ల జీతాలు చెల్లించాలని , ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఉద్యోగులు సత్యమూర్తి, బాలకృష్ణరెడ్డి, దీపిక, భాగ్యలక్ష్మి, నరేష్, సాయి కుమార్, నాయక్, కృష్ణయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

పుట్లూరు: పశ్చిమ రాయలసీమ పట్టబద్రులు, ఉపధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కోరారు. పుట్లూరు, తక్కళ్లపల్లి, శనగలగూడూరు తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో నిరుపేదలకు లబ్ధి చేకూరుతోందన్నారు. పేదలకు కనీస అవసరాలైన విద్య, వైద్యం విషయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ నాయకులు బాట్లో కొత్తపల్లి, వడియంపేట, పొడరాళ్ల, బొమ్మలాటపల్లి, వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి, సంజీవపురం, కేకే అగ్రహారం, గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సాకే రామకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ బయపరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, నాగలింగారెడ్డి, చికెన్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ రామగోపాల్, శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మి నారాయణ, పురుషోత్తం, కొండన్న, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి కోరారు. మంగళవారం లోలూరులో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటర్లు వద్దకు వెళ్లి రపత్రాలు అందజేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు, వారికి కల్గిన లబ్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్, మండల కన్వీనర్ నగేష్, చెన్నకేశవులు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, వేణుగోపాలు రెడ్డి , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. శింగనమల, గురుగుంట్ల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.

ఘనంగా తిక్కస్వామి దర్గా ఉరుసు

గుంతకల్లు రూరల్: కసాపురం గ్రామ సమీపంలో వెలసిన తిక్కస్వామి దర్గా వద్ద మంగళవారం ఉరుసు ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయనను దర్గా కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో ఖమూడు రోజుల పాటు అన్నదానం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ రైతువిభాగం జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, కసాపురం మాజీ సర్పంచ్ తిక్కస్వామి, మోహన్, బెస్త మనోహర్, గంతుల రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ వినోద్ కుమార్‌రెడ్డి, మద్దిలేటి ఉన్నారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

యల్లనూరు: సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న హెచ్చరించారు. మంగళవారం నిట్టూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయ రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించారు. నిట్టూరు పంచాయతీకి 14,15 ఆర్థిక సంఘం నిధుల మంజూరు, జరిగిన పనులు, నిధుల వ్యయంపై ఆరా తీశారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ కొండన్న

నాగలింగేశ్వరస్వామి తిరునాల

బుక్కరాయసముద్రం: నీలాంపల్లి గ్రామంలో నాగలింగేశ్వర స్వామి తిరునాల మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నాగలింగేశ్వరునికి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆలయ శుద్ధి, నవగ్రహపూజ, కులశ స్థాపన , స్వామి విగ్రహ సంప్రోక్షణ ఏకవార రుద్రాభిషేకం, పుష్పాలంకరణ అర్చనలు, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, నిర్వహించారు. రాత్రి లంకా దహనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరునాల సందర్భంగా పెద్దసంఖ్యలో అంగళ్లు వెలిశాయి.

పని గంటలు పాటించేలా చూడండి

యల్లనూరు: ఉపాధి కూలీలు పని గంటలు పాటించాలని తాడిపత్రి ఏపీడీ వెంకటరత్నం సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. అన్ని పంచాయతీల్లో కూలీల హాజరు పెంచాలన్నారు. ప్రస్తుతం ఏఏ పనులు జరుగుతున్నాయి. ఎంత మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలని సూచించారు. పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీఓ షబ్బీర్ బాష, క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన



గార్లదిన్నె: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈఈ భాగ్యరాజు

గార్లదిన్నె: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పంచాయతీ రాజ్ ఎస్ఈఈ భాగ్యరాజ్ మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లకు ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ బూత్‌లను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ ఉషారాణి, పంచాయతీ రాజ్ ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

పెద్దవడుగూరు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది గంగాధర్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక కేజీబీవీలో జాతీయ మహిళా వారోత్సవాలను నిర్వహించారు. బాల్యవివాహాలు, బాలికలు, మహిళా రక్షణ చట్టాలను ఆయన వివరించారు. 1098 కోఆర్డినేటర్ బాలాజీ, కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్ఓ నసీమా, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

తాడిపత్రి టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు సభ్యుడి ఎన్నిక నిర్వహణపై మంగళవారం సాయంత్రం వివిధ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి అకాల మృతితో ఏర్పడ్డ స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లపై కమిషనర్ వివిధ పార్టీల నాయకులతో చర్చించారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

తాడిపత్రి టౌన్ : స్థానిక గాజుల క్రిష్టప్పవీధిలోని శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక రమా సహిత సత్యనారాయణస్వామి వ్రతం ఘనంగా జరిగింది. పుష్యమాసం పూర్ణిమను పురస్కరించుకుని రమా సహిత సత్యనారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను జలాక్షీరాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం భార్యభర్తలు, మహిళలు వ్రతం నిర్వహించారు.

మహాలక్ష్మి దేవి జయంతి

పామిడి: స్థానిక కన్యకా పరమేశ్వరీ ఆలయంలో మంగళవారం వాసవీ మాతృ మండలి ఆధ్వర్యంలో పాల్గుణ మాస పౌర్ణమి, మహాలక్ష్మి దేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మహాలక్ష్మి దేవి ప్రతిమను శోభాయానంగా అలంకరించారు. వేదపండితుడు రఘునాథ్‌శర్మ మంత్రోచ్ఛారణల నడుమ మహిళలు గజగౌరి వ్రతం ఆచరించారు.



పామిడిలో గజగౌరి వ్రతం చేస్తున్న మహిళలు

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పామిడి: పామిడితో పాటు మండలంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. స్థానిక టీసీ హైస్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. 4వవార్డులో గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఓట్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాలాపురం, గజరాంపల్లి, పొగరూరు, నీలూరు, తంబళ్లపల్లి గ్రామాల్లో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, మండల సచివాలయ రూరల్ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి తదితరులు ముమ్మర ప్రచారం చేశారు.



ప్రచారం చేస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు

గుత్తి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని మంగళవారం ఆర్‌వీఎస్ రాయలసీమ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి , సభ్యులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, కోటేశ్వరావు, వెంకటేశ్వరావు తదితరులు పాఠశాలలు, కళాశాలలు, తహసీల్దార్, ఎంపీడీఓ , మున్సిపల్ కార్యాలయాలు, ఆసుపత్రులు తదితర చోట్ల ప్రచారం నిర్వహించారు.



కరపత్రాలను అందిస్తున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు రూరల్: వైఎస్సార్‌సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం అయ్యవారుపల్లిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, ఆమె భర్త శివరాంరెడ్డి, సచివాలయ కన్వీనర్ తిప్పారెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, శేషారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గుంతకల్లు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి మద్దతుగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి డీజల్‌షెడ్‌లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా షెడ్‌లోని కార్మికులను, ఉద్యోగులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును రవీంద్రారెడ్డికి వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట కౌన్సిలర్ వై.సుధాకర్, నాయకులు ఖలీల్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.